జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 24 | మార్చి | 2025 ◆ పేజీలు : 5

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అన్ని మతాలను సమానంగా చూసే ప్రభుత్వం

- విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, మార్చి 23, ప్రజాజ్యోతి :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ధర్మపురి మండల కేంద్రంలోని స్థానిక యస్ యచ్ గార్డెన్లో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నరు.ఈ సంధర్బంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం

మిగతా 2 లో...



# రైతులు ఎవ్వరు... అధైర్య పడవద్దు...

- వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం...
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ...



# సింగరేణి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

**గోదావరిఖని , మార్చి 23 (ప్రజా జ్యోతి) :** సింగరేణి రామగుండం ఏరియా–1 అద్వర్యంలో గోదావరి నది తీర ప్రాంతంలోని సమ్మక్క, సారలమ్మ దేవాలయ సమీపంలో ఈకో పార్కు, రోడ్లు, షెడ్స్, టాయిలెట్స్, సైడ్ వాల్సు, స్నాన ఘట్టాలు, పుష్కర ఘాట్ తదితర మౌలిక వసతులను సింగరేణి ద్వారా సుమారు రూ.3 కోట్ల విలువైన పనులను, రూ.98 లక్షలతో జీడికే ఓసి5 పక్కన ఉన్న కబురస్తాన్ లో పలు మౌలిక సదుపాయాల పనులను రామగుండ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,సింగరేణి రామగుండం ఏరియా 1 జిఎం డి.లలిత్ కుమార్ తో కలిసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్బంగా మక్కాన్ సింగ్ మాట్లాడుతూ సింగరేణి ద్వారా ఇటీవల సుమారు రూ.15 కోట్లతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించామని,రోడ్ల విస్తరణ పనులు,పలు రకాల అభివృద్ధి పనులను కూడా త్వరలో పూర్తి చేసే విధంగా ప్రణాళికలు చేపడుతున్నామని తెలిపారు.ఎన్నడ లేనివిధంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం

మిగతా 2 లో...

## 160 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



**కరీంనగర్ క్రైం,మార్చి 23,ప్రజాజ్యోతి:** అక్రమంగా తరలిస్తున్న 160 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కమిషనరేట్ వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో డీసీఎం వాహనంనందు ( టిఎస్02యుడి 1582) అక్రమంగా తరలిస్తున్న 160 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను ఆదివారం కరీంనగర్ కమిషనరేట్ టాస్కోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన గద్దల రవి వర్మ (26) పట్టుబడ్డారు.తదుపరి విచారణ నిమిత్తం వీణవంక పోలీసు స్టేషన్ కు తరలించామని పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకుంటాం

- ప్రజాజ్యోతి వార్తకు స్పందన
- విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతు పొలం సందర్శన
- రైతులు ఆందోళనా చెందవద్దుప్రభుత్వం మీ వెంటే - ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, మార్చి 23, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో గత రెండు రోజుల క్రితం రాళ్లతో కూడిన వర్షాల వలన వరిపంట సుమారు 14 వందల ఎకరాలకు పైగా నష్టం జరగగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు.అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడి ఇట్టి పంట నష్ట అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించి రైతులను ఆదుకుంటామని రైతులు ఆందోళనా చెందవద్దని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అన్ని మతాలను సమానంగా చూసే ప్రభుత్వం





(మొదటి పేజీ తరువాయి...)

సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిజేస్తున్నమన్నారు. మైనార్టీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అన్ని మతాలను సమానంగా చూసే ప్రభుత్వమని, తన గెలుపులో మైనార్టీలు అండగా ఉన్నారని,మైనార్టీ కార్పోరేషన్ నుండి కూడా అర్హులైన మైనార్టీ సోదర సోదరీమణులకు రుణాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

(మొదటి పేజీ తరువాయి...)

కార్పొరేషన్,సింగరేణి ద్వారా అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు. వచ్చే ఏడాది సమ్మక్క జాతర దృష్ట్యా గోదావరి నది తీరంలోని సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా సింగరేణి సహకారంతో తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళీ స్వామీ, పెద్దెల్లి ప్రకాష్, పొలసాని శ్రీనివాస్, అధికారులు ఎస్ఓటు జిఏం గోపాల్ సింగ్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, జితేందర్ సింగ్, వర ప్రసాద్, వసంత కుమార్, కుమారస్వామి, రాజు, దుర్గ ప్రసాద్, వీరారెడ్డి పాల్గోన్నారు.

## సీనియర్ పాత్రికేయులు రంగారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీఓస్ జిల్లా కార్యవర్గం



**జగిత్యాల టౌన్, మార్చి 23, ,ప్రజా జ్యోతి :** ఆత్మీయులు, శ్రేయోభిలాషి ఈనాడు పత్రిక సీనియర్ పాత్రికేయులు శ్రీ పునుగోటి రంగారావు ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీఎన్జివోస్ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, టీఎన్జీవోస్ జిల్లా సహాధ్యక్షులు యం.డి.మహముద్ మరియు వీరి వెంట ఉద్యోగులు పాల్గొన్నారు...

# రైతులు ఎవ్వరు... అధైర్య పడవద్దు...





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ,(ప్రజా జ్యోతి), మార్చి 23:** ఇటీవల కురిసిన వడగల్ల వానకు నష్టపోయిన రైతులు ఎవరు అధైర్యపడవద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామంలో, జూలపల్లి మండలంలో కొనరావుపేట, జూలపల్లి గ్రామాలల్లో, పెద్దపల్లి మండలంలోని చీకురాయి, బొజన్నపేట హనుమంతునిపేట గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అధికారులతో , స్థానిక నాయకులతో, రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అకాల వర్షం ద్వారా పెద్దపల్లి నియోజ కవర్గంలోని జూలపల్లి మండలంలోని కోనరావు పేట, జూలపల్లి గ్రామాలల్లో, ఎలిగేడు మండలంలోని దూళికట్ట గ్రామంలో పెద్దపల్లి మండలంలోని బోజన్నపేట, చీకురాయి హనుమం తునిపేట గ్రామాల రైతుల వరి, మొక్క జొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతుల పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో పాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రామ కృష్ణా రావు తో పాటు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదు కునేందుకు కృషి చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు రైతులు ఎప్పుడు నష్టపోయిన పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం తాము రైతుల పక్షాన నిలబడి వారిని నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే రైతులందరూ చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసు కున్నామని ప్రతి రైతు గుంట భూమి కూడా ఎండిపోకుండా నీరు అందించేందుకు తాను కృషి చేస్తానని ఎట్టి పరిస్థితిలో రైతులు తూములు కాలువ గట్లను ధ్వంసం చేసి నీరును వృధా చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని తప్పకుండా ప్రతి రైతుకు నీరును అందించేందుకు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించిన ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్









**ధర్మపురి (మార్చి 23)ప్రజా జ్యోతి :**జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో గత రెండు రోజుల క్రితం రాళ్లతో కూడిన వర్షాల వలన మొక్కజొన్న పంట సుమారు 2 వందల ఎకరాలకు పైగా నష్టం జరగగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు.అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడి ఇట్టి పంట నష్ట అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించి రైతులను ఆదుకుంటామని రైతులు ఆందోళనా చెందవద్దని తెలిపారు.

# 8 వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలి

- అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం




**హుజురాబాద్ రూరల్ , మార్చి 23 ( ప్రజా జ్యోతి):** 8 వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు పాత పెన్షన్ విధానం(ఓపిఎస్) ని పునరుద్ధరించాలని అఖిల భారత తపాలా శాఖ సంఘం నాయకులు గ్రూప్ – సి అధ్యక్షులు యు. మహేందర్, కార్యదర్శి పి. శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో అఖిల భారత తపాలా సంఘం గ్రూప్ – సి, పోస్ట్ మెన్, యంటిఎస్ ల ద్వైవార్షిక సమావేశం జరిగాయి. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ తపాలా శాఖ ని ప్రైవేటీకరణ చేసే ప్రక్రియని వేగవంతం చేస్తుందని అన్నారు. తపాలా శాఖ ఒక్కటే కాకుండా ప్రభుత్వ సంస్థలను ప్రజలకి దూరం చేసి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. నిరంతరం ఉద్యోగుల శ్రేయస్సుకై పోరాడే ఎన్ఎఫ్పిఈ సంఘ గుర్తింపుని నిబంధనలకు విరుద్ధంగా రద్దు చేసి తపాలా సంస్థ ని 6 శాఖలుగా విచ్ఛిన్నం చేసిందని అన్నారు. ప్రస్తుత తరుణంలో తపాలా శాఖ యొక్క అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్రలు పన్నుతున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్రతి ఒక్క సభ్యుడు కంకణబద్ధులై మరింత ఉత్సాహంతో యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనాలని కోరారు. అనాదిగా దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సేవలు అందిస్తున్న తపాలా శాఖను కేంద్ర ప్రభుత్వం తన విధానాలతో ప్రైవేటీకరణ చేస్తుందని

### నూతన కార్యవర్గ ఏర్పాటు....

తపాలా శాఖ పి3 అధ్యక్షులుగా పోలు రవి కుమార్, కార్యదర్శిగా జక్కు రజనీకాంత్, కోశాధికారిగా చిలుకమర్రి ప్రవీణ్ లు ఎన్నికయ్యారు. పి4 అధ్యక్షులుగా ఆకినపల్లి రంజిత్, కార్యదర్శిగా సంకటి హరీష్ , కోశాధికారిగా ఆడేపు రవి కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రిటైర్డ్ నాయకులు సమ్మయ్య, రామస్వామి, సాంబశివ రెడ్డి, కొంరెల్లి, ఉద్యోగులు ప్రభాకర్, రాజమౌళి, గోపికిషన్, చంద్రమోహ న్, పత్తి అమర్నాథ్ రెడ్డి, ఆంజనే యులు, శ్రావణ్, వేణు గోపాల్, రాజ్ కుమార్, శ్రీనివాస్, రాజు, సత్యం, స్వామి, శివాజీ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ లో ఆటో బోల్తా..!

- స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు



**రామగిరి, మార్చి 23 (ప్రజాజ్యోతి ):** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లె–గుండారం వెళ్లే రహదారిలో గల కే. ఎన్ ఫంక్షన్ హాల్ సమీపంలో రహదారి ప్రక్కన గల కెనాల్ లో ఆదివారం ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జూలపల్లి నుండి కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లె లో గల రేణుక ఎల్లమ్మ గుడికి ఆటో లో డ్రైవర్ తో పాటు వారి కుటుంబ సభ్యులు వెళుతున్నారు. కే. ఎన్ ఫంక్షన్ హాల్ వద్ద రహదారి పై ఆకస్మాత్తుగా కుక్క అడ్డురావడంతో సడెన్ బ్రేక్ వేయడంతో ఆటో అదుపు తప్పి రహదారి ప్రక్కన ఉన్న కాలువలో పడిపోయింది. ఇందులో ప్రయానిస్తున్న వారిని సమీపంలో వున్నా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యూసుఫ్ (లల్లు ) నల్లెల్లి శంకర్ లు ఘటన స్థలానికి చేరుకొని రక్షించగా స్వల్ప గాయాలతో వారు బయటపడ్డారు. కాగ ప్రమాదానికి గురైన ఆటో జూలపల్లికి గ్రామానికి చెందిన అరుణ్ కు చెందినదిగ తెలిసింది.

## ప్రజాకవి సత్యం గౌడ్ కు పురస్కారం



**హుజురాబాద్ రూరల్ ,మార్చి 23 ( ప్రజా జ్యోతి ):** హుజురాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రజాకవి, రచయిత నాగుల సత్యం గౌడ్ ను జాతీయ స్థాయి తెలుగు, వెలుగు సాహితీ వేదిక జాతీయ స్థాయి ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేసింది. రాబోయే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి పురస్కారాలను ఎంపిక చేసింది. సామాజిక సేవలు, రచనలు, ఆధ్యాత్మిక బోధనలలో సత్యం గౌడ్ ప్రతిభను గుర్తించి అవార్డుకి ఎంపిక చేసింది. ఆదివారం హుస్నాబాద్ లో సత్యం గౌడ్ కు శాలువాతో సత్కరించి ఉత్తమ సేవ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీవి, సినీ నటులు, కవి, రచయిత ఆర్ఎస్ నంద, సంస్థ గౌరవ అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్స్ గర్జన జయప్రదం చేయండి

- టి వి ఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి 23:** విద్యుత్ సంస్థలో పనిచెస్తూన్న అర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలని మార్చ్ 25 వ తేదిన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద టి వి ఏసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టినఆర్టిజన్ల గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పెద్దపల్లి టీవీ ఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేసినటువంటి ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని, విద్యార్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్, జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్టేనేట్ పోస్టులని ఇవ్వాలని అనేక దపాలుగా పోరాటాల నిర్వహిస్తున్న ప్రభుత్వ పాలకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో కార్మికులకు ఏం చేస్తామని ఇచ్చినట్లు గుర్తు చేశారు. అదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందన్నారు, మేనేజ్మెంట్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందనీ, 20వేల మంది ఆర్టీజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 25వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అయినా కూడా ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వం,మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## ఆది వరాహ స్వామి ఆలయ ఉగాది ఉత్సవాలకు మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం



**కమాన్ పూర్ (ప్రజాజ్యోతి ) :** కమాన్ పూర్ మండల కేంద్రంలోనీ ఆది వరహాస్వామి ఆలయంలో ప్రతి ఉగాదికి నిర్వహించే ఉత్సవాలకు రావలసిందిగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ఆలయ ఈవో కాంతరెడ్డి ఆహ్వాన పత్రం ఆదివారం అందజేశారు. ఈనెల 30న ఆదివారం రోజున విశ్వా వసు నామ సంవత్సర తెలుగు వారి నూతన సంవత్సరం వేడుకలు ఆదివారం స్వామి ప్రాంగణంలో జరగనున్నాయి. నిత్యారాధన అభిషేకం, అదేరోజు ఉగాది ప్రసాద వితరణ, ఉదయం 11 గంటలకు పంచాంగ శ్రవణం నిర్వహించబడుతుందని ఈవో కాంత రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాదాచార్యులు మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవించి, వేడుకల్లో పాల్గొనేందుకు తప్పనిసరిగా హాజరు కావాలని మంత్రి శ్రీధర్ బాబును వారు కోరారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన డి.ఎస్.పి కిషోర్ కుమార్



**పెద్దపల్లి జిల్లా ప్రతి నిధి ,(ప్రజా జ్యోతి ) మార్చి 23:** ఐటి పరిశ్రమల శాఖ , & పౌర సరఫరాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని ములుగు జిల్లా డిఎస్పి ఏదుళ్ళ కిషోర్ కుమార్ ఆదివారం హైదరాబాద్ లోని మినిస్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన నూతనంగా నియామకమైన మునిసిపల్ కమిషనర్ స్పందన

**జగిత్యాల టౌన్,మార్చి 23,(ప్రజాజ్యోతి) :** జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం లో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్పందన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## బోనాల లో పాల్గొన్న చైర్మన్



**చొప్పదండి, మార్చి 23 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగిన పోచమ్మ బోనాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పాల్గొన్నారు. మాదిగ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలకు హాజరై చైర్మన్ అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబు పై ఆరోపణలు అర్ధరహితం

- కళ్ళు లేని కాబోదిలా మాజీ ఎమ్మెల్యే తీరు
- ఉనికిని చాటు కునేందుకే చెల్లని మాటలు
- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల.తిరిపతి యాదవ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బర్ల.శ్రీనివాస్



**రామగిరి, మార్చి 23 (ప్రజాజ్యోతి):** మంత్రి శ్రీధర్ బాబు పై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన ఆరోపణలు అర్ధరహితమని, కళ్ళు లేని కాబోదిలా మాజీ ఎమ్మెల్యే తీరు ఉందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల.తిరిపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ లు అన్నారు . ఆదివారం సెంటనరీ కాలనీలోని శ్రీపాద ఐఎన్టీయూసీ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల విశ్వాసం కోల్పోయిన పుట్ట మధుకర్, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రమంత్రివర్గంలోనే అత్యంత ప్రతిభవంతంగా పని చేస్తున్న మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు పని తీరుపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు రోజుకు 18 గంటలకు పైగా పనిచేస్తూ అటు రాష్ట్ర అభివృద్ధి, ఇటు ప్రజల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తూ, ప్రతిపక్ష ఆదినాయకత్వ మన్ననలను సైతం పొందుతున్న శ్రీధర్ బాబు పై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ విమర్శలు చేయడం, మంథనిలో కోల్పోతున్న ఉనికిని చాటు కునేందుకు మాట్లాడిన తీరు విడ్డూరంగా ఉందన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పాలనలో మంథని నియోజకవర్గంలోని ప్రాజెక్టులను కాలయాపన చేసిన వారే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆనతి కాలంలోనే ప్రాజెక్టును పనులను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రామగిరి ఖిల్లా పర్యటక క్షేత్ర అభివృద్ధికి రోప్ వే నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయనీ, మంథనిలోని గౌతమేశ్వర ఆలయం నుండి చెన్నూరు నియోజకవర్గంలోని శివారంకు గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించడం పూర్తి అయ్యి, టెండర్ దశలో ఉందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే గ్రామంలోని అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టారన్నారు. ఇప్పటికీ సంవత్సరకాలం మాత్రమే పూర్తయిందని, రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో మంథని నియోజక వర్గ రూపు రేఖలు మారేలా మంత్రి శ్రీధర్ బాబు దర్శనీకలో అభివృద్ధి ప్రణాళిక సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో మంథని నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలిపేలా మంత్రిగా శ్రీధర్ బాబు చేస్తున్న కృషికి తాము బాసటగా నిలుస్తామనీ ఈ సందర్భంగా వారు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పై అర్ధరహిత ఆరోపణలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. ఈ సమా వేశంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటన్ సత్యం, మాజీ ఎంపీటీసీ వనం రాం చందర్ రావు, కొప్పుల గణపతి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, సీనియర్ నాయ కులు కూరకొప్పల తులసిరామ్ గౌడ్, ఎల్ల రామ్మూర్తి, అరెల్లి కొమురయ్య గౌడ్, మైదం వరప్రసాద్, దేవునూరి శ్రీనివాస్, బండారి సదానందం, శంక ర్ యాదవ్, భోగే ప్రకాష్, మట్ట రాజ్ కుమార్, చక్రి పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే

- రాజు,నేనే మంత్రి,అన్ని మేమే అని 10 సంవత్సరాలు రాజ్యం ఏలిన గత బిఆర్ఎస్
- పాలకులు ఎందుకు ఎస్సి వర్గీకరణను చెయ్యలేదో సమాధానం చెప్పాలి-విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్







**ధర్మపురి (మార్చి 23)ప్రజా జ్యోతి :** బీసీలకు 42% రిజర్వేషన్ పెంపు–ఎస్సీ వర్గకరణను చట్ట సభల్లో ఆమోదించిన సంధర్భంగా ఎండపెల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని స్థానిక యస్ ఆర్ గార్డెన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ నాయకులకు,రాష్ట్ర మంత్రులకు ఏర్పాటు చేసిన కృతజ్ఞతాభినందన సభలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొదటగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పత్తిపాక ఎక్స్ రోడ్డు వద్ద విప్ లక్ష్మణ్ కుమార్ కి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎక్స్ రోడ్ నుండి యస్ ఆర్ గార్డెన్స్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42% రిజర్వేషన్ పెంపు–ఎస్సీ వర్గకరణను చట్ట సభల్లో ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామనన్నారు.గత 30 సంవత్సరాలుగా ఎస్సి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ యమ్ ఆర్ పి యస్ ను ఏర్పాటు చేసి పోరాటం చేయడం జరిగిందని,అట్టి వర్గీకరణను సాధ్యం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని,అదే విధంగా బిసి లకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే అని,150 కుటుంబాలకు ఒక్కో అధికారి చొప్పున కేటాయించి సిఎం రేవంత్ రెడ్డి పక్కగా సర్వే చేయించేయించడం జరిగిందని,30 సంవత్సరాల దళిత సోదరుల కల ఎస్సి వర్గీకరణను చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సోదరులకు అండగా ఉంటుందని చెప్పడం జరిగిందని,తాను ఓడిన గెలిచిన ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నానని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భిక్ష కారణగానే ఎమ్మెల్యే ఐ,ప్రభుత్వ విప్ ఐ ఈరోజు అసెంబ్లీలో మాట్లడగలుగుతున్న అని అసెంబ్లీలో చెప్పినప్పుడు సిఎం రేవంత్ రెడ్డి తనను అభినందించడం జరిగిందని,దళితులు పడుతున్న కష్టాలు తనకు తెలుసు కాబట్టే మాదిగ ఉప కులాల వర్గీకరణపై అసెంబ్లీలో 30 నుండి 35 నిమిషాలు మాట్లాడగలిగానని,చేవెళ్లలో ఏర్పాటు చేసిన ఎస్సి,ఎస్టీ డిక్లరేషన్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఎస్సి వర్గీకరణకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించడం జరిగిందని,అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం వర్డీకరణ అంశంపైన అందరి అభిప్రాయాలను తీసుకొని నిర్ణయానికి రావడం జరిగిందని,నేనే రాజు,నేనే మంత్రి,అన్ని మేమే అని 10 సంవత్సరాలు రాజ్యం ఏలిన గత బిఆర్ఎస్ పాలకులు ఎందుకు ఎస్సి వర్గీకరణను చెయ్యలేదో సమాధానం చెప్పాలని,ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి నేను ఎల్లవేళలా కట్టుబడి ఉన్నానని,పలు గ్రాంట్ల ద్వారా గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న చెగ్యం ముంపు బాధితులకు 18 కోట్ల రూపాయల పరిహారాన్ని అందించడం,తిరిగి పునఃప్రారంభం సాధ్యం కాదు అన్న ధర్మపురిలోని నైట్ కాలేజ్ ను తిరిగి పునఃప్రారంభం చేసుకోవడం,ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఏర్పాటు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని,ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సంధర్భంగా విప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం చారిత్రాత్మకం

- మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**కొడిమ్యాల,మార్చి 23 , (ప్రజాజ్యోతి):** ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమ స్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాస నసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం చారిత్రాత్మకమని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మ హేష్ అ న్నాడు.అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ బిల్లుపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాల వేశారు. తదనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ,స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలా భిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలివేరి నారాయణ,ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,ఏయంసి వైస్ ఛైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,లింగాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల మార్చి 23 ప్రజజ్యోతి ప్రతినిధి:** అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు ఆదివారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 11 లక్షల 54 వేల 500 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ ,పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణం, ఎంభేరి సత్యనారాయణ ,చిటిమెల్లి రంజిత్ గుప్తా ,ఎలిశెట్టి భూమారెడ్డి, నేమూరి భూమయ్య, తునికి సాయి, చిట్యాల లక్ష్మీ నారాయణ,తెడ్డు విజయ్, తోట గంగాధర్,ఆరెల్లి వెంకటి, పోతుగంటి శంకర్ గౌడ్, సోగ్రాభి, జిందమ్ లక్ష్మీనారాయణ, ముక్కెరలింబాద్రి ,గుగ్గిళ్ల సురేష్ గౌడ్ ,సరికెల్ల నరేష్ ,ధోడా రంజిత్ రెడ్డి ,మరిపెల్లి జనార్ధన్ ,పల్లపు అశోక్ ,తేలు రాజకుమార్, యూట్యూబ్ రాజు తదితరులు పాల్గొన్నారు

